రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులు రిమాండ్

**బోడుప్పల్, అక్టోబర్ 26 (ప్రభాతవార్త):**
పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన నలుగురు వ్యక్తులను మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథ నం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ట్రాఫిక్ పోలీసులు ఉప్పల్ నల్ల చెరువు కట్ట పీర్జాదిగూడ కమాన్ వద్ద మంగళవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. అదే సమయంలో మద్యం సేవించివాహనాలు నడుపుకుంటూ వచ్చిన నలుగురు వ్యక్తులు విధుల్లో ఉన్న పోలీసులకు సహకరించకపోగా వారిని తిడుతూ న్యూసెన్స్ చేశారు. మేడిపల్లి నివా సులైన నలుగురు వ్యక్తులు యు.వెంకటయ్య(33) వృత్తి డ్రైవర్, ఎన్. సురేందర్‌రెడ్డి (46) డ్రైవర్, జి.కృష్ణ ఎలక్ట్రీషియన్, ఎం.మహేంద ర్‌రెడ్డి (23) ఎలక్ట్రీషషియన్‌లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసు లు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు విచారించిన న్యాయమూర్తి వారికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున జరి మానా విధించడంతోపాటు వారం రోజులపాటు సాధారణ జైలు శిక్ష విధించారు.

## కీసరగుట్టలో ఘనంగా ప్రారంభమైన కార్తీక మాసం పూజలు

**కీసర, అక్టోబరు26, ప్రభాతవార్త:**
తెలంగాణాలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో నెకల రోజుల పాటు జరుగబోయే కార్తీక మాసం పూజలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సూర్యగ్రహణం అనంతరం దేవాలయ సంప్రోక్షణ, మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బసమాభిషేకం, గంధాభిషేకం, క్షీరాభిషేకం తదితర పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతిని ఇచ్చారు. కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా ప్రతిరోజు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, గణపతి హోమం, రుద్ర హోమములు ప్రతి రోజు జరుగుతాయని ఆలయ చైర్మన్ తెలిపారు. కార్తీక మాసం మొదటి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. నెల రోజులు కార్తీక మాసం సందర్భంగా ఆలయానికి నగరం నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం ఉమాపతి శర్మ, ఈఓ సుధకర్‌రెడ్డిలు తెలిపారు.


కీసరగుట్టలో రామలింగేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న ఆలయ చైర్మన్ తటాకం ఉమాపతిశర్మ

# ధాన్యం సేకరణలో అవకతవకలు జరిగితే చర్యలు

### - జిల్లా కలెక్టర్ నిఖిల


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిఖిల



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
వరి ధాన్య సేకరణలో అవకతవకలు జరిగితే క్రిమినల్ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ నిఖిల్ హెచ్చరించారు. బుధవారం మద్గుల చిట్టంపల్లిలోని డిపిఆర్సి భవన్‌లో వానాకాలం ధాన్యం కొనుగోలుపై నిర్వాహకులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన సమయంలో వరి ధాన్య సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు ఎటువంటి లోపాలు జరిగినా వరి ధాన్య సేకరణ కేంద్రాల ఇంచార్జులు, వ్యవసాయ విస్తరణ అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో గతంలో కంటే అధికంగా ధాన్యాన్ని సేకరించవలసి వస్తుందని ప్రస్తుతం వ్యవసాయ శాఖ అంచనాల మేరకు 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించవలసి ఉంటుందని దానికి అనుగుణంగా అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 3వ.తేదిన నుండి చేపట్టే వరి ధాన్యం సేకరణకు 121 కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ధాన్య సేకరణ కేంద్రాల వద్ద రైతులకు మౌలిక సదుపాయాలతో పాటు మంచినీరు సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణలో ప్రతి ఒక్కరూ సహకరించుకుంటూ కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు పూర్తి బాధ్యతతో పారదర్శకంగా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఉన్నప్పుడు వారి సమక్షంలోనే వరి ధాన్యం తూకం చేయాలని, రైతుల నుండి ధాన్యాన్ని సేకరించిన రెండు రోజుల్లో ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర మేరకు నగదు వారి ఖాతాలో చేరే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధన ప్రకారం నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం తడవకుండా ఉండేందుకు 20టార్ పాలిన్ (తాడుపత్రి)లను ధాన్యం క్లినింగ్ మిషన్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. రైతుల వివరాలను దాన్యం సేకర వివరాలను టాబ్‌లలో పొందుపరచాలని సూచించారు. జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లింగ్‌కు మిల్లర్లు ముందుకు వచ్చారని కలెక్టర్ తెలిపారు. అదనంగా వచ్చే ధాన్యం నిలువలకు గోదాములను గుర్తించడం జరిగిందని అన్నారు. వరి ధాన్య సేకరణను అవసరమైన గోనే సంచులను అందుబాటులో ఉన్నాయని అన్నారు. వరి ధాన్యం సేకరణకు ప్రతి కేంద్రం నుండి రెండు లారీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా లారీల నంబర్లు ,డ్రైవర్ల ఫోన్ నెంబర్లు కూడా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా వానాకాలం 2022-23 వరి పంటకు మద్దతు ధర గోడ ప్రతిని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ విమల, డిఆర్‌డిఓ కృష్ణన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలేశ్వర్ గుప్తా, మిల్లర్లు, సంబంధిత, శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ రాక కొరకు కొత్తూర్‌లో భారీ ఏర్పాట్లు

**కొత్తూర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర ఈనెలాఖరున షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రవేశించనున్న నేపథ్యంలో యాత్రకు సంబంధించి రూట్ మ్యాప్, కొత్తూర్ మండలంలో భోజన వసతులను ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని, పనులను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నర్సింహ్మారెడ్డి. షాద్‌నగర్ నియోజకవర్గ ప్రాంత కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్‌తో కలిసి పరిశీలించారు. ఈఏర్పాటు పనులు కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షులు జి.హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈయాత్రను నియోజకవర్గ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కృష్ణ, ఎస్‌బిపల్లి సర్పంచ్ అంబటి ప్రభాకర్, శ్రీశైలం, శ్రావణ్, ప్రవీణ్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తీగాపూర్ ఆంజనేయులు, శివకుమార్, జనార్దన్, రాజు, దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ ముఖ్యనాయకులు తదితరులు ఉన్నారు.


రాహుల్‌గాంధీ జోడో యాత్ర ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

## వరద ముప్ప నివారణ కోసం రూ.30లక్షలతో పనులు


సర్వే నిర్వహిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు

**శంషాబాద్ అక్టోబర్26, ప్రభాతవార్త :**
శంషాబాద్ మండలం అల్లికలు తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రకుంట తండాలో తరచుగా వస్తున్న వరద ముప్పు నివారించడానికి 30లక్షలు రూపాయలతో ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు శంషాబాద్ జడ్పిటిసి సభ్యులు నీరటి తన్విరాజు ముదిరాజ్ తెలిపారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం పంచాయతీ రాజ్, డిఈ సంజీవ రెడ్డి మండలానికి చెందిన ఇంజనీరింగ్ అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి సర్వే నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా భారీ వర్షాలు కురిసిన సందర్భంలో ఎర్రగుంట తండా పూర్తికాని నీట మునిగిపోతుంది. దీనితో కాలనీవాసులు ముఖ్యంగా గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అర్ధరాత్రి పూట భారీ వరదల కారణంగా తండాలోని ఇళ్లల్లో మోకాళ్ల లోతు వరదనీరు వస్తుండడంతో కొన్ని రోజులపాటు వారు తమ ఇళ్లను వదిలిపోవాల్సిన దుస్థితి ఏర్పడుతున్నదని జడ్పిటిసి నీరిటి తన్విరాజు తెలిపారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అందుకు అవసరమైన నిధులు కేటాయిం చడానికి ఆయన అంగీకరించడంతో ఇంజనీరింగ్ అధికారుల ద్వారా అంచనాలు తయారు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు 30లక్షల రూపాయలతో వరద కాలువను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూకల్ సర్పంచ్ గూడూరు నరసమ్మ ఉప సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## పాఠశాలలో రూ.57,58,303లతో అభివృద్ధి పనులు ప్రారంభం


ఘట్‌కేసర్ జడ్పీఉన్నత పాఠశాలలో భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కమీషనర్ వేమనరెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రుపాయల నిధులు కేటాయించి అవసరమైన పనులు చేపడుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మనబస్తీ-మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలలో తరగతిగదుల నిర్మాణానికి ఆమె కమీషనర్ వేమనరెడ్డితో కలిసి పనులను ప్రారంభించారు. బాలుర ఉన్నత పాఠశాలలో సౌకర్యాల కల్పనకు రూ.57,58,303లు ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో మున్సిపల్ పరిధిలోని పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం సమిష్టిగా కృషి చేస్తుందన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించి వాటి స్థానంలో నూతన తరగతి గదులు నిర్మిస్తారని ఇతర విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కలిస్తారని పేర్కొన్నారు. పనులు నాణ్యతతో చేయాలని కాంట్రాక్టర్ మాధవరెడ్డికి చైర్‌పర్సన్ సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ ఏఈ నరేశ్‌కుమార్, మాజీ వార్డుసభ్యులు రహిముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేవంతెన పిల్లర్ స్లాబు పనుల ప్రారంభం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన శ్లాబు నిర్మాణ పనులను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ పరిశీలించారు. వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా గేటు అవతల కొండాపూర్ రోడ్డులో పిల్లర్ల మధ్య శ్లాబు వేయడానికి పనులు చేపట్టారు. నిధులు లేక కొంతకాలంగా పనులు నిలిచిపోవడంతో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి రూ.95లు లక్షలు మంజూరు కాగా స్టీల్, సిమెంట్, కాంక్రీట్ తెచ్చి పనులు చేపడుతున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, స్థానిక కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్‌తో కలిసి పనులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

# పెండింగ్‌లో ఉన్న బోధనా, ఉపకారవేతన రుసుములను వెంటనే విడుదల చేయాలి

**-ఇంజనీరింగ్ ఫీజులను పెంచుతూ విడుదల చేసిన జిఓను ఉపసంహరించుకోవాలి**
**-జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన**
**-ఏఐవైఎఫ్ రాష్ట్ర,జిల్లా నాయకులు**


మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్‌ను కలిసి వినతిపత్రంను అందజేసిన ఏఐవైఎఫ్ రాష్ట్ర,జిల్లా నాయకులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 26, ప్రభాతవార్త**
పెండింగ్‌లో ఉన్న బోధనా, ఉపకారవేతన రుసుములను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ఎఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ హరీశ్‌ను ఆయన ఛాంబర్‌లో కలిసి వినతిపత్రాన్ని ఎఐవైఎఫ్ రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొని అందజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగ రాష్ట్ర ఎఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర మాట్లాడుతూ.... పెండింగ్‌లో ఉన్న 2,700కోట్ల రూపాయలు బోధనా, ఉపకారవేతన రుసుములను వెంటనే విద్యార్థులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగ ఇంజనీరింగ్ ఫీజులను పెంచుతూ విడుదల చేసిన జిఓఎంఎస్ నెంబర్ 37ను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగ డిగ్రీ, ఇంజనీరింగ్, పిజి, ఇతర వృత్తి విద్యాకోర్సుల ఫీజు బకాయిలు బోధనా, ఉపకార వేతనాలు చెల్లించటంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 2021-2022విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థుల బోధనా, ఉపకార వేతన బకాయిలు చెల్లించకపోవటంతో విద్యార్థి, యువత ఉన్నత విద్యకు దూరం కావల్సిన పరిస్థితి దాపురించే అవకాశం ఉందన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల ఫీజుల పెంపుతో సామాన్య విద్యార్థులకు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు లాభార్జన చేకూర్చే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమోదించటం శోచనీయమన్నారు. ఉన్నత విద్యను దూరం చేసే విధానాలను ఏఐవైఎఫ్ తీవ్రంగ ఖండిస్తుందని ఆయనతో పాటు పలువురు నాయకులు పేర్కొన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు టి.సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత సంక్షేమ బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగ ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బోధన ఉపకార రుసుమును ప్రతి విద్యార్థికి అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే మాత్రం విద్యార్థులందరిని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. దీనికి కలెక్టర్ హరీశ్ స్పందించారని ఫీజురియంబర్స్‌మెంట్, ఉపకారవేతనాల నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేధిస్తామని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సల్మాన్‌భేగ్, అజీజ్, రాజ్‌కుమార్, విజయ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కెసిఆర్ పెద్దపీట

**-బీసీ గురుకుల పాఠశాలల ప్రారంభోత్సవం**
**-పాల్గొన్న మహబూబ్‌నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్26, (ప్రభాతవార్త):**
గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువాలనే ఉద్యేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకుల పాఠశాలలను స్థాపించి పెద్దపీట వేస్తున్నారని మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలను షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీసీ గురుకుల పాఠశాల రాష్ట్ర కార్యదర్శి మల్లయ్యబట్టుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఎంపీలకు కేటాయించే సీట్లను రద్దు చేయడంతో పేద విద్యార్థులకు మేలు చేసే అవకాశాన్ని కోల్పోయామని అన్నారు. విద్య వ్యవస్థ పట్ల కేంద్రంకంటే రాష్ట్ర ప్రభుత్వమే మెరుగైన అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు తర్వాత రాష్ట్రంలోని విద్య వ్యవస్తను గమనిస్తే పేద విద్యార్థులకు జరిగిన మేలు గుర్తించవచ్చని అన్నా రు. రాష్ట్రంలో 19 గురుకుల పాఠశాల నుంచి 329 గురుకుల పాఠశాలలకు పెంచి అన్ని వర్గాలకు విద్యను అందించేందుకు కేసీఆర్ చేసిన కృషి అభినందనీయమని అన్నారు.

**గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసమే గురుకుల : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

జిల్లెడు చౌదరిగూడ మండల పరిధిలోని ఆయా గ్రామాల పేద విద్యార్థులకు ఉన్నతమైన చదువులను అందించడానికే జిల్లాకు మంజూరు అయిన బీసీ గురుకుల పాఠశాలను ఇంద్రానగర్‌కు తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఇంద్రానగర్‌లోని పాఠశాలకు ఎంతో చరిత్ర ఉందని రాను రాను విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో గ్రామ టీఆర్ఎస్ యువ నాయకుడు ఎండి అక్రమ్, మండల అధ్యక్షుడు హాఫీజ్‌లు నా దృష్టికి ఎన్నో సార్లు తీసుకువచ్చారని ఇక్కడి పరిస్థితులు సైతం గురుకుల ఏర్పాటుకు అనుకులంగ ఉడడంతో మంజూరు చేయించినట్లు తెలిపారు. అనుకున్న సమయంలో కిచన్‌షెడ్డు, పాఠశాల అదపుగదులు, మరుగుదొడ్లు, నిర్మించి బోదనకు అనుకులంగా కల్పించిన సర్పంచ్ మహబూబ్‌బీ తనయుడు అక్రమ్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ రాజేశ్వరి, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత, జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, జడ్పిటీసీ బంగారు స్వరూప, తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపీడీఓ మహేష్‌బాబు, ఎంఈఓ కిష్టారెడ్డి, ఏపీఎం రామస్వామి, పీఏసీఎస్ చైర్మన్ ధామోదర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కష్టపడితేనే ప్రతిఫలం దక్కడం ఖాయం

**-ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి**
**-రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రదపటేల్**



అభ్యర్థులను సన్మానిస్తున్న శుభప్రద పటేల్

**తాండూర్, అక్టోబర్ 26ప్రభాతవార్త**
కష్టపడి ప్రయత్నిస్తేనే పోలీసు ఉద్యోగాల్లో ప్రతిఫలం లభిస్తుందని తెలంగాణా రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు శుభప్రదపటేల్ అన్నారు. ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలిపారు. తాండూరు పట్టణంలోని విలియమూన్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోలీసు ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులను శుభప్రదపటేల్ బుధవారం మార్నింగ్ వాక్‌లో కలిశారు. ఈ సందర్భంగా అభ్యర్దులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఎస్సై, కానిస్టేబుల్ అర్హత పరీక్షల్లో రాణించిన విధంగా అభ్యర్థులు అందరూ కొలువులు సాధించాలని ఆకాంక్షిచారు. పట్టుదల, క్రమశిక్షణ, ప్రణాళికలతో లక్ష్యాలను సాధించాలన్నారు. పోలీసు ఉద్యోగాలను సాధించి తాండూరు ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పోలీసు ఉద్యోగాలతో రాణించాలని ఆకాంక్షించారు. కొలువుల సాధనలో ఏమైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని భరోసా అందించారు. అనంతరం అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్న శిక్షకులు గోవింద్, రాములులను శాలువాలతో సన్మానించారు. మరోవైపు అండర్-16 విభాగంలో నేషనల్ క్రికెట్‌కు ఎంపికైన తాండూరు క్రీడాకారుడు అభినవ్‌ను అభినందించి సన్మానించారు. కార్య క్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు సోమశేఖర్, గుండప్ప, సీనియర్ జర్నలిస్టు శెట్టి రవిశంకర్, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు నాగప్ప, విశ్రాంత ఎస్సై నర్సిములు, నర్సి రెడ్డి, సాయిరెడ్డి, మహేందర్, నాయకులు భానుప్రసాద్, బాలుయాదవ్, రమేష్‌నాయక్, నరేష్‌గౌడ్, శ్రీను ముదిరాజ్, హరీష్, విజయ్ పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన సరదా....

**-ఈత కోసం బావిలో దూకి యువకుడి మృతి -జక్కెపల్లి గ్రామంలో విషాదం**


రోధిస్తున్న మహేష్ తల్లిదండ్రులు

**యాలాల అక్టోబరు 26, ప్రభాతవార్త :**
స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లిన యువకుడు బావిలో శవమై తేలాడు. ఈ దుర్ఘటన యాలాల మండలం జక్కెపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఈత రాకున్నా బావిలో దూకడంతో మృతిచెందినట్లు తెలిసింది. ఈ దుర్ఘటనతో జక్కెపల్లి గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. మృతుని తల్లిదండ్రులు, గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...జక్కెపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి మహేష్(18) మంగళవారంతన స్నేహితులతో కలిసి బెన్నూర్ శివారులోని ఓ వ్యవసాయ బావికి వెళ్లారు. తన మిత్రులతో పాటు మహష్ కూడా ఈత ఈదేందుకు బావిలో దూకాడు. ఈత రాదని తెలిసినా బావిలో దూకడంతో ఎంతకూ బైటికి రాలేదు. స్నేహితులు ఎంత వెతికినా మహేష్ జాడ కనిపించలేదు. ఈత రాకపోవడంతో బావి నీట మునిగిఅడుగు బాగానికి చేరుకున్నారు. దీంతో తోటి మిత్రులు కంగారు పడి ఇంటికి వెళ్లారు. రాత్రి వరకూ తన కుమారు ఇంటికి రాకపోవడంతో అంతా వెతికారు. తమతోపాటు ఈతకు వచ్చిన మహేష్ బావిలో మునిగిపోయాడని మృతుని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో మృతుని తల్లి దండ్రులు బుదవారం తాండూరు అగ్ని మాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అధికార యంత్రాంగం తీవ్రంగా శ్రమించి మృత దేహాన్ని వెలికి తీశారు. కుమారుని మృతితో మహేష్ తల్లిదండ్రులు లక్ష్మమ్మ, గుండప్ప, తమ్ముడు కన్నీరు మున్నీరుగా రోధించారు. ఈ ఘటనతో జక్కెపల్లి గ్రామంలో విషాధ చాయలు అలుముకున్నాయి. మృతునితో పాటు ఈతకు వెళ్లిన కొంతమంది స్నేహితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు సమాచారం. శవాన్ని పోస్టు మార్ట నిమిత్తం తాండూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యాలాల ఎస్ఐ.అరవింద్ తెలిపారు.

### బాధిత కుటుంబానికి ఆర్‌బిఎల్ యాజమాన్యం ఆర్థిక సహాయం

ఈత కోసం వెళ్లి బావిలో దూకి ప్రమాద వశాత్తు మృతిచెందిన జక్కెపల్లి గ్రామ యువకుని కుటుంబానికి ఆర్‌బిఎల్ పరిశ్రమ యాజమాన్యం ఆర్థిక సహాయాన్ని అందజేసింది. యాలాల మండలం జక్కెపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి మహేష్(18)మంగళవారం బావిలో ఈతకువెళ్లి మృత్యువాత పడ్డాడు. విషయం తెలుసుకున్న ఆర్‌బిఎల్ పరిశ్రమ హెచ్‌ఆర్ మేనేజరు ఆదిత్యకుమార్ మృతుని తల్లిదండ్రులకు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అందరితో కలవిడిగా ఉండే మహేష్ మృతితో గ్రామంలో విషాధ చాయల అలుముకున్నాయి.

## పోడు భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

-జడ్పీటీసి రాందాస్ నాయక్



**చౌడాపూర్ అక్టోబర్26,ప్రభాతవార్త :** పోడు భూములపై రైతులకు హక్కులు పొందడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధి లోని మందిపాల్ గ్రామం సర్పంచ్ మఠం ప్రమీల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల తహసీల్దార్ అశోక్ కుమార్,ఫారెస్ట్ అధికారులు,రైతులకు పోడు భూముల హక్కులు పొందే విధానాన్ని,పోడు భూముల సర్వే ప్రక్రియ విధానాలను వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీటిసి రాందాస్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కెసిఆర్,రైతులకు పోడు భూములపై హక్కులు కల్పించడం సంతోషకరమని,రైతుల కొరకు కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువ నాయకుడు మఠం రాజశేఖర్,ఎంపిటిసి తనయుడు శంకర్,గ్రామ కార్యదర్శి స్వరూప,వడ్డే బాలరాజ్,వార్డు మెంబర్లు,రైతులు పాల్గొన్నారు.

## మునుగోడు సంగ్రామంలో బిజెపిదే విజయం

-బిజెపి నాయకుడు వీటి విజయ్ కుమార్

**శంషాబాద్ అక్టోబర్26,ప్రభాతవార్త :** నల్గొండ జిల్లా మునుగోడు శాసనసభ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికల సమయంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి విజయం సాధించబోతున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు వీటి విజయ్ కుమార్ పేర్కొన్నారు.మునుగోడు శాసనసభ ఎన్నికలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయని రాష్ట్ర భవిష్యత్తును తేల్చే ఎన్నికలనీ ఆయన వివరించారు.కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ రక్షణ కోసం ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిందని నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ బిజెపికి ఓటు వేయాలని సూచించారు.విజ్ఞులైన మునుగోడు ఓటర్లు మద్యం మత్తుకు డబ్బుల ఆశకు లొంగకుండా బిజెపిని గెలిపిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.గత అనేక సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పటికి మునుగోడు అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం ఉప ఎన్నికల రాగానే ప్రజలను మభ్య పెట్టడానికి పలు కార్యక్రమాలను చేపట్టినంతమాత్రన ప్రజలు మోసపోరని విజయకుమార్ స్పష్టం చేశారు.ఎవరు ఎన్ని ఎత్తులు వేసిన చివరికి విజయం బిజెపిని వరిస్తుందని అన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి అండ



చనిపోయిన నిరుపేద కుటుంబాలకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్న సర్పంచ్ నాయకపు మాధురి

**కీసర,అక్టోబర్26,ప్రభాతవార్తః**
ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ అన్నారు. బుదవారం కీసరలో ఈ మధ్య కాలంలో చనిపోయిన తమిళ తిరుపతి,తమిళ రవి,పిట్టల రాజు,అనసూయ,గుర్రం నరసింహ్మరెడ్డి కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ట్రస్టు ద్వారా ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి తన సొంత నిధులతో పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు.ప్రతి పేద కుటుంబానికి మంత్రి మల్లారెడ్డి అండగా నిలబడుతానని హమీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రాగుల మంగ,మండల మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీణ్,గ్రామ పార్టీ అధ్యక్షులు చినింగణి బాలరాజు, ప్రధాన కార్యదర్శి రాగుల గణేష్,ఉపాధ్యక్షులు సుమన్,యూత్ అధ్యక్షులు మెట్టు పరమేష్,ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన మహేష్, బీసీ సెల్ అధ్యక్షులు మంత్రాల వెంకటేష్,యూత్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి రాఘవేందర్‌గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 13 వ వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ అశోక్

**పరిగి.అక్టోబర్ 26 ప్రబాతవార్త :**
పరిగి పట్టణంలోని అన్ని వార్డులలో అబివృద్ధి కార్యక్రమాలు జరుపనున్నట్లు పరిగి మున్సిపల్ చైర్మెన్ ముకుంద అశోక్‌కుమార్ తెలిపారు.బుధవారం పరిగి టౌన్‌లోని 13 వవార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మన నిధులతో మన గ్రామాలు,పట్టణాలు,అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని అన్నారు.పదమూడవ వార్డులో సిసి రోడ్డు వేయడం వలన వార్డు ప్రజలకు సమస్య తీరిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్ పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి,మున్సిపల్‌కమీషనర్ శ్రీనివాస్, పాల్గోన్నారు.

## నాటిన చెట్లకు బయోపెన్సింగ్ చేయండి

**దోమ.అక్టోబర్ 26 ప్రభాతవార్త :**
రోడ్డుకు ఇరువైపుల పెట్టిన చెట్లకు ముళ్ళకంపతో బయోపెన్సింగ్ చేయాలని దోమ సర్పంచ్ రాజిరెడ్డి తెలిపారు.బుధవారం దోమ మండల కేంద్రంలోని తిమాయపల్లి,రోడ్డుకు హరితహారంలో ఇరువైపుల పెట్టిన చెట్లను పరిశీలించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ.... అక్కడ అక్కడ చెట్లకొమ్మలతో వేసిన పెన్సింగ్‌తో లాభం లేదని అన్నారు.ముళ్ళకంపతోనే మాత్రం వేయించాలని ఉపాధి హామి పథకం సిబ్బందికి తెలియజేశారు.ముళ్ళకంపను దూరం నుండి తెచ్చి నాటితే అదనంగా కూలీలకు డబ్బులు చెల్లించాలని సూచించారు.రోడ్డుకు ఇరువైపుల ఇంకా చెక్కలు నాటాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దోమ పాల ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు గొపాల్‌గారి శ్రీనివాస్,తదితరులు పాల్గోన్నారు.



చెట్లను పరిశీలిస్తున్న సర్పంచ్, చైర్మన్

# యాదవ్ సదర్ సంబరాలను విజయవంతం చేద్దాం

- మాజీ కౌన్సిలర్ పుష్పమ్మ, టీపీసీసీ సెక్రెటరీ ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్
- ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాదయ్యయాదవ్‌లు
- 22వ వార్డులో ఘనంగా సదర్ ఉత్సవాలకు ఏర్పాట్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్

**షాద్‌నగర్, అక్టోబర్ 26, (ప్రభాతవార్త) :**
మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో గల కేశంపేట రోడ్డులో వచ్చే మంగళవారం ఘనంగా యాదవ్ సదర్ నిర్వహిస్తున్నామని, ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేద్దామని మాజీ కౌన్సిలర్ పుష్పమ్మ, టీపీసీసీ సెక్రెటరీ ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్‌లు పిలుపునిచ్చారు. బుధవారం ఈ మేరకు వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... సదర్ ఉత్సవాలలో హర్యానాకు చెందిన టాప్ బుల్స్, దున్న రాజులు శ్రీ కృష్ణ, 33 కోట్ల విలువ గల కింగ్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, షాద్‌నగర్ ప్రజలకు కానువిందు చేయబోతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, షాద్‌నగర్ మాజీ కమిటీ ఛైర్మన్ యాదయ్యయాదవ్‌లు హాజరవుతున్నాట్లు వారు వివరించారు. దున్న రాజులకు తమ ఇంటి నుంచి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాదయ్యయాదవ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సదర్ ఉత్సవాలకు బయలుదేరుతాయని తెలిపారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు షాద్‌నగర్ తాలూకాలోని యాదవ సోదరులు, యాదవ బంధువులు షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు, షాద్‌నగర్ నియోజకవర్గ, పట్టణ ప్రజలు, అన్ని కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వై.యాదయ్య యాదవ్, యాదవ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు ఒపెన్ హౌస్ కార్యాక్రమం

-విద్యార్థి దశ నుండి చట్టపరమైన అవగాహన కలిగి ఉండాలి

-మొయినాబాద్ సిఐ డికె. లక్ష్మిరెడ్డి



**మొయినాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**
పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఒపెన్ హౌస్ కార్యాక్రమాన్ని మొయినాబాద్ ఇన్స్‌పెక్టర్ డి.కె లక్ష్మిరెడ్డి నిర్వహించారు. బుధవారం మండలంలోని పోలీస్టేషన్‌లో పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీస్టేషన్ వెనకాల ఉన్నటువంటి తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులతో ఒపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో సిఐ లక్ష్మిరెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పోలీస్టేషన్‌లో సిఐ నుండి రైటర్ వరకు వారి యొక్క ఉద్యోగ బాధ్యతలను విధుల గురించి వివరించడం జరిగింది, ఈ సందర్బంగా విద్యార్థినీలను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల గురించి విద్యార్థీనిలకు వివరించారు అదేవిధంగా విద్యార్థి దశ నుండి సమాజం పట్ల ఉండాల్సి బాధ్యత గురించి, చటపరమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు, సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను గూర్చి, మహిళల పట్ల జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించారు, ఆపదలో ఉన్న సమయంలో డయల్ 100 ను ఏలా వాడాలో విద్యార్థులకు వివరించారు. సోంత ఇంటిని, తల్లి దండ్రులను వదిలేసి ఇంత దూరం హస్టల్లో ఉండడం గోప్ప విషయం కాదని బుద్దిగా చదువుకోని ప్రయోజకులై, కన్న వారికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు, మీరు గోప్పగా చదవుకోని ప్రయోజకులైన్నప్పుడు మాత్రమే మీ తల్లి దండ్రులకు నిజమైన సంతోషం, గౌరవం దక్కుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ఐ లింగ్యానాయక్, ఎస్ఐ ప్రణేయ్ తేజ్ రెడ్డి, పోలుసు బృందం పాల్గోన్నారు.

# తపస్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రమాణ స్వీకారం చేస్తున్న తపస్ జిల్లా నూతన కార్యవర్గం

**వికారాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో తపస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కర్యాక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుగంటి హనుమంతరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశం అనంతరం తపస్ వికారాబాద్ జిల్లా సంస్థాగత ఎన్నికలు 2022-2025లు నిర్వహించారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కొత్తగడి అంజిరెడ్డి, మహేంద్ర బహదూర్, జిల్లా గౌరవ అధ్యక్షులుగా వెంకటయ్య, కోశాధికారిగా నర్సింలును ఏకగ్రీవంగా ఎన్నుకొనడం జరిగింది. ఎన్నికల అధికారులుగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా కార్యవాహ అనంతరెడ్డి, సిద్ధరామేశ్వర్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ, జీవో నం. 317 వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు త్వరగా న్యాయం చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నిరంతరం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందని, సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సంగెం లక్ష్మీకాంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూస రాములు, జాక వెంకటేశం, దోమ కమాల్ రెడ్డి, ఆనందం, రాష్ట్ర మీడియా కన్వీనర్ కరణం లక్ష్మీ కాంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌కుమార్ యాదవ్, ప్రసాద్‌కుమార్, మల్లేశం స్వామి, జిల్లా కార్యదర్శులు చంద్రమౌళి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గీతానందిని, జిల్లా మహిళా కార్యదర్శి శ్రీలత రెడ్డి, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి రమాదేవి, సీనియర్ సభ్యులు మల్లయ్య, క్రిష్ణరెడ్డి పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలను సాధించాలి

-వ్యకాస జిల్లా అధ్యక్షుడు అంజయ్య



అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

**యాచారం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
ఎర్ర జెండా ముద్దుబిడ్డలు, అమరుల ఆశయాలను సాధించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, వ్యకాస జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య పేర్కొన్నారు. బుధవారం దివంగత కామ్రేడ్స్ పాషా, నరహరిల 33వ వర్ధంతి కార్యక్రమాలను మండలంలోని నంది వనపర్తి, ధర్మన్నగూడెం గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంజయ్య అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమరవీరుల ఆశయాల సాధనకు నేటి యువతరం ఉద్యమించాలన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పాషా, నరహరిలు ఎంతగానో కృషి చేశారని, వారి సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం. భాషయ్య, సిపిఎం మండల నాయకులు శ్రీమన్నారాయణ, మల్లేష్, ఉపసర్పంచ్ పండుచారి, కార్యదర్శులు జంగయ్య, రమేష్, సత్యనా రాయణ, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు ఎం. రాములు, గోపాలకృష్ణ, భీమయ్య, హనుమంతు, యాదయ్య, సత్యనారాయణ, ఎం. సత్తయ్య, రామారావు, బాల్‌రాజు, రవీంద్ర, బాలకృష్ణ, దశరథ, ఈశ్వరయ్య, మల్లేష్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు



మునుగోడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మండల బిజెపి నాయకులు

**యాచారం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండల బిజెపి నాయకులు, నల్లవెల్లి సర్పంచ్ దేరంగుల రాజు ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తున్నాయన్నారు. బిజెపితోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమన్నారు. రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదేళ్ల పరిపాలనలో మునుగోడు నియోజకవర్గాన్ని ఏ విధంగానూ అభివృద్ధి చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం, మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు, పధాధికారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## సిఎం సహాయనిధితో పేదలకు సాయం



సాయినగర్‌లో సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న కౌన్సిలర్ అనురాధ రాఘవరెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరంలాంటిదని ఘట్‌కేసర్ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని 5వవార్డు సాయినగర్‌లో బుధవారం లబ్ధిదారుడు నిఖిల్‌కు ఆమె ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. సాయినగర్‌కు చెందిన నిఖిల్ ఇటీవల అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు ఎక్కువ కావడంతో ఆర్థికసాయం కోసం సీఎం ఆర్ఎఫ్‌కు ధరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.20,000లు మంజూరు కావడంతో కౌన్సిలర్ అనురాధ రాఘవరెడ్డి అతని ఇంటికి వెళ్లి సిఎం ఆర్ఫ్ చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో వార్డు టిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు పొత్కని మల్లికార్జునరాజు, నాయకులు కొమ్మిడి ప్రశాంత్‌రెడ్డి, కళ్లెం రాజు, కొమ్మిడి అమర్‌నర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు.

## సీఐ, తహసీల్దార్లకు వెంకటేశ్ సన్మానం



ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి, తహశీల్దార్ విజయలక్ష్మిలను సన్మానిస్తున్న వడ్డెర సంఘం అధ్యక్షులు వెంకటేశ్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
ఘట్‌కేసర్ మండల వడ్డెర సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన శివరాత్రి వెంకటేశ్ బుధవారం ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి, తహశీల్దార్ ఎన్.విజయలక్ష్మిలను కలిశారు. ఇటీవల వడ్డెర సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో సీఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ బి.నాగార్జున్‌రెడ్డి, తహశీల్ కార్యాలయంలో తహశీల్దార్ విజయలక్ష్మి, నాయబ్ తహశీల్దార్ సిహెచ్.భాస్కర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మిఠాయి అందజేశారు. అట్టడుగువర్గానికి చెందిన వడ్డెర కులస్తుల సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించి తమవంతు సహకారం అందించాలని వెంకటేశ్ కోరారు. ఈకార్యక్రమంలో వడ్డెర సంఘం ఉపాధ్యక్షులు మ్యాగాని నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు మహంకాళీ, శ్రీను, మల్లేశ్, గణేశ్, యాదయ్య, రాజు, ప్రసాద్, అనిల్, పల్లపు శ్రీకాంత్, బాలమల్లేశ్, మైసయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను కలిసిన శంషాబాద్ జడ్పిటిసి నిరటి తన్విరాజు



కెటిఆర్‌తో జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్

**శంషాబాద్ అక్టోబర్26,ప్రభాతవార్త :**
రంగారెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నీరటి తన్విరాజు ,మండల టిఆర్ఎస్ నాయకుడు నీరటి రాజు ముదిరాజ్ బుధవారం రాష్ట్ర ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కలిశారు.మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా మన్నేగుడలో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో వారు ఆయనను కలిశారు.టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలు సంక్షేమ కార్యక్రమాలు పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తాయని భరోసా ఇంచ్చారు.ముదిరాజ్ కులస్తులందరూ టిఆర్ఎస్‌కు అండగా నిలుస్తున్నారని తప్పకుండా భారీ విజయం సాధించి తీరుతామని తన్విరాజు ముదిరాజ్ అన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల టీఎల్ఎం మేళా



విద్యార్థులు తయారు చేసిన టీఎల్ఎం మేళా

**కొడంగల్,అక్టోబర్ 26ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పాతకొడంగల్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన టీఎల్ఎం మేళా ఆకట్టుకుంది.విద్యార్థులు వివిధ చార్టులతో వేసిన చిత్రాలు అందరిని ఆకట్టుకున్నాయి.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన హస్నాబాద్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మారుతినారాయణ విద్యార్థులు తయారుచేసిన టీఎల్ఎంను చూసి వారిని అభినందించారు.టీఎల్ఎం మేళాలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయన బహుమతి ప్రదానం చేశారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్,క్లస్టర్ సీఆర్పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లంపి స్కిన్ వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి : సర్పంచ్ శ్రావణ్



పశువులకు టీకాలు వేస్తున్న సర్పంచ్ తదితరులు

**పెద్దేముల్, అక్టోబరు 26, ప్రభాతవార్త:**
లంపి స్కిన్ వ్యాది నివారణ కోసం పశువులకు తప్పనిసరి టీకాలు వేయించాలని సర్పంచ్ ఆర్.శ్రావన్ అన్నారు.బుదవారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో సర్పంచ్ ఆర్.శ్రావన్, మండల పశువైద్యాదికారి వెంకట్‌రాజుతో కలిసి పశువులకు వ్యాక్సిన్ వేసారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ లంపి స్కిన్ వ్యాధి సోకిన పశువులను మిగతా పశువులకు దూరంగా ఉంచాలని అన్నారు. రైతులు తమ దగ్గర ఉన్న పశువులకు తప్పనిసరి వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపౌండర్ ఇమ్రాన్, రైతులు వెంకటయ్య, బాలప్ప, బండెప్ప, రాజు,లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి



మునుగోడు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న దమ్మాయిగూడ మున్సిపాలిటీ పట్టణ అధికార ప్రతినిధి నాగాయపల్లి శ్రీనివాస్

**కీసర,అక్టోబర్26,ప్రభాతవార్తః**
మునుగోడులో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని దమ్మాయిగూడ పట్టణ అధికార ప్రతినిధి నాగాయపల్లి శ్రీనివాస్ కోరారు.బుదవారం మునుగోడు నియోజకవర్గంలోని రెడ్డిబావి గుండ్ల బావి గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్,బిజేపి పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని తెలిపారు.తెలంగాణా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు కేసీఆర్ న్యాయం చేస్తున్నారన్నారు.పేద ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ మునుగోడు అభివృద్ధికై బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు.టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు మునుగోడు ప్రజలకు లభిస్తున్నాయని అన్నారు.మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.వృద్దులకు పెద్ద కొడుకుగా కేసీఆర్‌ని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గండి నరేష్‌గౌడ్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు లింగాల కనకయ్య,2వ వార్డు అధ్యక్షులు కన్నయ్య, 4వ వార్డు యూత్ అధ్యక్షులు గండి నాగేష్,రెండవ వార్డు సీనియర్ నాయకులు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సమ్మేళనానికి తరలిన నాయకులు

**తలకొండపల్లి అక్టోబర్26,ప్రభాతవార్త :**
మంత్రి కెటిఆర్ ఆధ్వర్యంలో గొల్ల కురుమ యాదవ సమ్మేళనం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గొల్ల కురుమ యాదవ సమ్మేళనం నిర్వహించారు.ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపు మేరకు గొల్ల కురుమ యాదవుల సమ్మేళానానికి తలకొండపల్లి మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యాదవ సోదరులు హైదరాబాద్ బయలుదేరారు.ఈ కార్యక్రమాన్ని సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...గొల్ల ,కురుమ,యాదవ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని యాదవుల ఐక్యతను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల అభివృద్ధి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల యాదవ్ సంఘం అధ్యక్షుడు సత్తయ్య యాదవ్,యాదయ్య,జంగయ్య యాదవ్,లక్ష్మయ్య యాదవ్,మల్లయ్య యాదవ్,గణేష్ యాదవ్,జంగయ్య యాదవ్,వెంకటయ్య,శ్రీకాంత్,వివిధ గ్రామాల యాదవ సంఘం అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



యాదవుల సమ్మేళనానికి తరలిన నాయకుల దృశ్యం